నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023 | KHAMMAM | పేజీలు : 12 PAGES




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పక్కన, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



- బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరుస నోటిఫికేషన్లు
- పైరవీలకు ఆస్కారం లేకుండా కొలువుల భర్తీ
- ఉద్యోగాలు సాధించిన నిరుపేద, సాధారణ కుటుంబాల బిడ్డలు
- పకడ్బందీగా నియామకాలు చేపట్టిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగార్థుల కుటుంబ సభ్యులు

# కష్టానికి దక్కిన ఫలితం







ఉమ్మడి రాష్ట్రంలో అందరికీ అన్నింటా అన్యాయమే జరిగింది. ఏళ్ల తరబడి పోటీపడి.. పుస్తకాలతో కుస్తీ పట్టి చదివినా నిరుద్యోగ అభ్యర్థులకు కొలువులు దక్కలేదు. వయసు మీదపడుతున్నకొద్దీ ఆందోళన మొదలైంది. ఎంత చదివినా ఇంతేనని.. ఈ కొలువులు మనకు దక్కవని నిర్ధారణకొచ్చిన బిడ్డలెందరో. ఎన్నో పోరాటాలతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న స్వరాష్ట్రంలో కొలువుల జాతర వచ్చింది. మన కొలువులు మనకే దక్కాలని సీఎం కేసీఆర్ నొక్కి చెప్పిన మాటను నిజం చేశారు. వరుసగా వివిధ శాఖల్లో నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేశారు. ఎలాంటి పైరవీలు, ప్రలోభాలకు ఆస్కారం లేకుండా.. ప్రతిభకే పట్టం కట్టే విధంగా పకడ్బందీగా నియామకాలు చేపట్టారు. ఇందుకు సాధారణ కుటుంబాల నుంచి ఎందరో అభ్యర్థులు వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధించడమే నిదర్శనం. తమ బిడ్డల కష్టానికి తెలంగాణ ప్రభుత్వంలో ఫలితం దక్కిందని ఉద్యోగాలు సాధించిన వారి కుటుంబ సభ్యులు ఆనందపడుతున్నారు. - ఖమ్మం, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

4వ పేజీలో

## ప్రజా ఆశీర్వాద సభలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

సభలకు ప్రజలు లక్షలాదిగా తరలిరావాలి

ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లను కైవసం చేసుకుంటాం..

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం

'ఖమ్మం, కొత్తగూడెంలో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. ఉమ్మడి జిల్లా పరిధిలోని పదికి పది స్థానాల్లో విజయం సాధించే విధంగా పార్టీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.' అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు త్వరగా సభా ప్రాంగణాలకు చేరుకోవాలని కోరారు.

– ఖమ్మం, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

4

# నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరణ

నామపత్రాల దాఖలుకు ఈ నెల 10 వరకు గడువు

13న స్క్రూట్నీ.. పోటీకి అర్హత ఉన్న అభ్యర్థుల వివరాల వెల్లడి

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు: ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్



ఆర్‌వో కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

8వ పేజీలో

## మీ ఇంటివాడిగా నన్ను ఆశీర్వదించండి

కేసీఆర్ సహకారంతోనే కోట్లాది రూపాయలతో పట్టణాన్ని అభివృద్ధి చేశాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం..

అపూర్వ స్వాగతం పలికిన పట్టణ వాసులు

8



ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న లింగాల కమల్‌రాజు

- తెలంగాణను సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దిన గొప్ప నేత కేసీఆర్..
- ఎన్నికల ప్రణాళికలోని అన్ని హామీలనూ తప్పక అమలు చేస్తాం
- మీలో ఒకరిగా, మీ కష్టాల్లో తోడుగా ఉన్న నాకు మద్దతునివ్వండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

వివరాలు 08లో..

## పాలేరు కరువును తీర్చిన ఘనత..

# బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..



ఈశ్వర మాదారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి